SET~4

Series : RQ3SP

ప్రశ్న-పత్ర కోడ్
Q.P. Code **7**

రోల్ నం.
Roll No.

అభ్యర్థులు ప్రశ్న పత్రం కోడ్‌ను సమాధాన పత్రం యొక్క శీర్షిక పుటలో రాయాలి.

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు
# TELUGU

సమయం : **3** గంటలు
Time allowed : **3** hours

మొత్తం మార్కులు : **80**
Maximum Marks : **80**

నోట్ :

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

(II) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

(III) **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**

(V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 కి ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

NOTE :

(I) Please check that this question paper contains **15** printed pages.

(II) Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(III) Please check that this question paper contains **14** questions.

(IV) **Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**

(V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

## General Instructions :

1. Question paper is divided in __4__ Sections.
2. It has __14__ questions.
3. Section – A has __2__ questions from __1__ to __2__.
4. Section – B has __2__ questions from __3__ to __4__.
5. Section – C has __2__ question from __5__ to __6__.
6. Section – D has __8__ questions from __7__ to __14__.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో __4__ విభాగాలున్నాయి.
2. ఇందులో __14__ ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో __1__ నుండి __2__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
4. విభాగం – B లో __3__ నుండి __4__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో __5__ నుండి __6__ వరకు మొత్తం __2__ ప్రశ్న ఉంది.
6. విభాగం – D లో __7__ నుండి __14__ వరకు మొత్తం __8__ ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

### భాగం – A

1. ఈ కింది **గద్యాంశాలలో ఒకదానిని** ఎన్నుకుని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం రాయండి. **6 × 1 = 6**

(A) జీవితాన్ని ముఖ్యంగా అందులోని దుర్భర విషయాలను యథాతథంగా వర్ణించడమే సహజత్వ వాదము. స్వీడిష్ నవలా రచయిత, నాటక రచయిత అయిన అగస్ట్ స్ట్రిండ్ బర్గ్ మానవ జీవితం నుంచి భగవంతుని దూరంగా ఉంచడమే సహజత్వ వాదము అన్నాడు. అంటే ఆధ్యాత్మిక ప్రభావాలను దూరంగా ఉంచి ఇంద్రియ గోచరమైన జీవితాన్ని వర్ణించటం అన్నమాట. ఈ రకం రచనా పద్ధతిని శిఖరాగ్రాలకు తీసుకుని పోయిన మహారచయిత ఫ్రెంచి నవలా కారుడు ఎమిలీ జో. ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించి ఎదుట కనిపిస్తున్న జీవితంలో నుంచి అవసరమైన విషయాలను మాత్రమే ఎన్నుకోవడం వాస్తవికతా వాదం. సహజత్వ వాదంలో లేని ఎన్నిక వాస్తవికత వాదానికి ప్రాణం. వాస్తవికతా వాదానికి వస్తుగతత్వం కూడా చాలా ప్రధానం.

వాస్తవికతా వాదం అతిలోకమైన కల్పనలను, ప్రతీకలను, అంతరార్థాలను తిరస్కరిస్తుంది. వాస్తవికతా వాదానికి మితిమీరిన అలంకారికతకు పొత్తు కుదరదు. నైరూప్యత పురాణ గాథలు కూడా వాస్తవికతకు సరిపడని వస్తువులే. అసంభావ్యత, హద్దు మీరిన కాకతాళీయత వాస్తవికతను పాడుచేస్తాయి. కార్యకారణ సంబంధం కలిగిన జీవితం వాస్తవిక జీవితం. జీవితంలోని అంద-వికారమైన అసహ్యకరమైన జుగుప్సాకరమైన విషయాలు వాస్తవికతా వాదానికి అస్పృశ్యాలు కావు.

ప్రశ్నలు :

(i) సహజత్వ వాదం అంటే ఏమిటి ?

(A) జీవితంలోని అనవసర విషయాలను వివరించడం

(B) జీవితంలోని దుర్భర విషయాలను యథాతథంగా వర్ణించడం

(C) పురాణ కథల్ని వర్ణించడం

(D) అతిలోకమైన కల్పనలను వర్ణించడం

(ii) వాస్తవికవాదం అంగీకరించనివి ఏవి ?

(A) అతిలోకమైన కల్పనలు

(B) ప్రతీకలు

(C) మితిమీరిన అలంకారికత

(D) పైవన్నీ

(iii) ఎమలీ జో రచనా పద్ధతి ఏమిటి ?

(A) దుర్భర విషయాలను యథాతథంగా వర్ణించడం

(B) ఆధ్యాత్మిక ప్రభావాలను దూరంగా ఉంచడం

(C) ఇంద్రియ గోచరమైన జీవితాన్ని వర్ణించడం

(D) (B) మరియు (C)

(iv) సహజత్వ వాదం కంటే వాస్తవికతా వాదంలోని సౌలభ్యం ఏమిటి ?

(A) జీవితంలోని అనవసర విషయాలను ఎన్నుకోవడం

(B) జీవితంలోని అవసర విషయాలను మాత్రమే ఎన్నుకోవడం

(C) కాకతాళీయతను గ్రహించడం

(D) పైవేవీ కావు

(v) వాస్తవిక జీవితం అంటే ?

(A) ఆధ్యాత్మిక విషయాలతో కూడుకున్నది (B) దుర్భర కష్టాలతో కూడుకున్నది

(C) కాకతాళీయ విషయాల తో కూడుకున్నది (D) కార్యకారణ సంబంధం కలిగి ఉన్నది

(vi) పైన చెప్పిన వాస్తవికతా వాదాన్ని బట్టి 'అస్పృశ్యాలు కావు' అంటే ?

(A) స్వీకరించ తగినవి (B) సంబంధం లేనివి

(C) స్వీకరించ తగనవి (D) జుగుప్సాకరమైనవి

**(OR)**

(B) అభ్యుదయ కవులలో అగ్రగామిగా, చిత్ర విచిత్ర ప్రయోగశీలియైన కవిగా, చలనచిత్ర గీత కవిగా, పరిశోధకుడిగా, పండితునిగా కీర్తి ప్రతిష్ఠలార్జించిన ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి. ఈయన ఆగస్టు 31, 1925న విశాఖపట్నంలో జన్మించారు. తెలంగాణ సామాజిక పరిస్థితులను, ఆనాడు స్త్రీల పట్ల జరిగిన అమానుష చర్యలను చిత్రిస్తూ ఆరుద్ర ప్రతికాత్మకంగా రాసిన 'త్వమేవాహం' కావ్యానికి పండిత లోకంలో ఎంతో పేరు వచ్చింది. ఆయన రాసిన "త్వమేవాహం" కావ్యం, తెలంగాణలో నిజాం పాలనకు వ్యతిరేకంగాసాగిన పోరాటాన్ని తెలియజేస్తుంది.

1949 లో వచ్చిన ఈకావ్యం చదివి, 'ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు' అని మహాకవి శ్రీశ్రీ ప్రశంసించారు. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్ర పడిన కవిగా ఆరుద్ర పేరు పొందారు. నగర జీవితంలో నలిగిపోతున్న మధ్యతరగతి చిరుద్యోగుల జీవితాన్ని చిత్రీకరిస్తూ ఆరుద్ర 'సినీ వాలి' అనే కావ్యాన్ని రచించారు. ఇంకా గాయాలు గేయాలు, కూనలమ్మ పదాలు, వెన్నెల – వేసవి, ఇంటింటి పద్యాలు, మొదలగు కవితా సంకలనాలు ప్రకటించారు. దాదాపు 500 సినిమా పాటలు రాశారు. అవి 'కొండగాలి తిరిగింది' పేరుతో ప్రచురితమయ్యాయి. అన్నింటికి మించి వారి 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' (13 సంపుటాలు) పేరెన్నిక గన్నది. వేమన్న వేదం, వ్యాసపీఠం, గురజాడ గురు పీఠం, రామునికి సీత ఏమవుతుంది ? వంటి రచనలు వారి పరిశోధనాసక్తికి విమర్శనాశక్తికి నిలువెత్తు దర్పణాలు.

ప్రశ్నలు :

(i) త్వమే వాహంలోని వస్తువు ఏది ?

(A) ఆంధ్ర సాహిత్య (B) కూనలమ్మ పదాలు

(C) స్త్రీల సమస్యలు (D) నిరుద్యోగుల జీవితం

(ii) నగర జీవుల్ని చిత్రించే ఆరుద్ర కావ్యం ఏది ?

(A) గాయాలు గేయాలు (B) సినీవాలి

(C) ఇంటింటి పద్యాలు (D) కొండగాలి

(iii) పరిశోధకుడిగా, విమర్శకుడిగా వారికి వన్నె తెచ్చిన గ్రంథాలు ఏవి ?

(A) వేమన్నవేదం, వ్యాసపీఠం (B) వెన్నెల – వేసవి

(C) కూనలమ్మ పదాలు, త్వమేవాహం (D) సినీ వాలి గేయాలు

(iv) సాహిత్య పండిత లోకంలో వారికి పేరు తెచ్చిన గ్రంథం ఏది ?

(A) రాముడికి సీత ఏమవుతుంది (B) వేమన

(C) గురజాడ (D) త్వమేవాహం

(v) ఆరుద్ర ఏ కోవకు చెందిన కవి ?

(A) అభ్యుదయకవి (B) భావకవి

(C) ప్రజాకవి (D) సరసకవి

(vi) శ్రీ శ్రీ ప్రశంసకు అర్థం ఏమిటి ?

(A) ఆరుద్ర భావకవిగా రాణించారు

(B) ఆరుద్ర అభ్యుదయ కవిగా శ్రీ శ్రీ భావాల్ని కొనసాగిస్తారు

(C) ఆరుద్ర శ్రీ శ్రీ కి పోటీగా కవిత్వం రాస్తారు

(D) ఆరుద్ర శ్రీ శ్రీ గారి విప్లవ భావాల్ని గౌరవిస్తారు

2. ఈ క్రింది **గద్యాంశాలలో ఒకటి** ఎన్నుకుని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం రాయండి. **6 × 1 = 6**

(A) ఏ దేశ నాగరికత అయినా సంస్కృతి అయినా ఆదేశ సాహిత్యాన్ని చూసి చెప్పవచ్చు అనేది అక్షర సత్యం. సాహిత్యానికి ప్రజలపై సూటి ప్రభావం లేకపోయినా దాని పరోక్ష ప్రభావం ఇంతింత అనరానిది. సాహిత్యం విరివిగా ప్రచురింపబడుతోందా ? ప్రజలు చదువుతున్నారా ? అనేదాన్ని బట్టి, ఏ సాహిత్యం చదువుతున్నారు అనేదాన్ని బట్టి ఆ ప్రజల ఆలోచన రీతిని అంచనా వేయవచ్చు. అందువల్లే ఒక రచయిత "నీ వ్యక్తిగత గ్రంథాలయాన్ని చూపించు, నీవు ఎటువంటి వాడవో నేను చెబుతాను" అని అంటాడు. నేటి తరంలో గ్రంథ పఠనం నానాటికి తగ్గిపోతున్నది. దీనికి గల కారణాలలో మొదటిది – తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదో ఒక భాష పై ఆసక్తి, పట్టు చెప్పుకోదగ్గ స్థాయిలో కలిగించలేకపోతున్నారు. విద్యార్థి ఐదు, ఆరు తరగతులకు వచ్చే సరికి బాల కథా సాహిత్యం, ఏడు ఎనిమిది తరగతుల్లో బాలల నవలలు, సాహస నవలలు, 9, 10, తరగతుల్లో అనువాదాలు, జీవిత చరిత్రలు, మూల గ్రంథాలు చదవగలిగే స్థాయికి విద్యార్థులు ఎదిగేలా విద్యా ప్రణాళిక ఉండాలి. అలా లేని పక్షంలో గ్రంథ పఠనానికి, సాహిత్య అభిలాషకు బీజాలు పడవు.

నేటి విద్యా బోధన పద్ధతి అసహజంగా ఉంది. ఇంగ్లీషు భాషా మాధ్యమం చాప కింద నీరులా ప్రాథమిక స్థాయి నుండి వ్యాపిస్తున్నది. దానితో మాతృభాష చతికిలపడుతున్నది. పరాయ భాష కనుక ఎన్నేళ్లు చదివినా ఆంగ్ల భాష పై విద్యార్థికి పట్టు ఉండడం లేదు. పైపెచ్చు బాహ్య ప్రపంచంలో దాని వినికిడి లేదు.

ఇక పుస్తక పఠనం తగ్గిపోవడానికి మరో కారణం దూరదర్శన్. వందలాది ఛానళ్లు. విద్యార్థులు చూసేది తక్కువ, ఛానళ్లు మార్చేది ఎక్కువ. రెండు గంటల సినిమా చూడ్డానికి ప్రకటనలతో అధమం నాలుగు గంటలు వృథా. దీనితో కళ్ళతో పాటు, మెదడు అలిసిపోయి మొద్దుబారిపోతున్నది. ఊహా శక్తి, సృజనా శక్తి నశించిపోతున్నాయి. చదివి అవగాహన చేసుకునే సామర్థ్యం దిగజారిపోతున్నది.

మొబైల్ ఫోన్ల రాక, అందులో షార్ట్ వీడియోల మాయాజాలం విద్యార్థుల పాలిట శాపం అవుతున్నదా ? అనే ప్రశ్న తలెత్తుతున్నది. వాటి ప్రభావం వల్ల చదవడం మీద విద్యార్థుల ఆసక్తి పూర్తిగా సన్న గిల్లుతున్నది.

గ్రంథ పఠనంపై ఆసక్తి సన్నగిల్లటానికి మరో కారణం గ్రంథం ముద్రాపకుల కొరత. రచయితలకు, కవులకు కొంత ధనమిచ్చి వారు రచించిన గ్రంథాలు ముద్రించి దుకాణాలలో వాటిని అమ్మి, ఖర్చు పెట్టిన సొమ్ము రాబట్టుకునేసరికి ముద్రాపకులకు చుక్కలు కనిపిస్తున్నాయి.

పుస్తకాలు చదివే శక్తి లేకపోవడం, జిజ్ఞాస లేకపోవడం, తీరిక చేసుకోలేకపోవడం, సమయాన్ని ప్రణాళికా బద్ధంగా గడప లేకపోవడం, ఏది ఉపయోగకరమో, ఏది వ్యర్థమో నిర్ణయించుకోలేని అశక్తత పుస్తక పఠనం తగ్గిపోవడానికి మరికొన్ని కారణాలు.

**ప్రశ్నలు :**

(i) పాఠశాల విద్య ముగిసేసరికి విద్యాప్రణాళిక ఎలా ఉండాలి ?

(A) ముద్రాపకులకు సహాయం చేయగలగాలి.

(B) అనువాదాలు, మూల గ్రంథాలు చదివే స్థాయి రావాలి.

(C) వీడియోల మాయాజాలం నుంచి బయటపడాలి.

(D) గ్రంథాల ముద్రణ విరివిగా జరగాలి.

(ii) జిజ్ఞాస అంటే ?

(A) తృప్తి (B) కోరిక

(C) ఊహ (D) సామర్థ్యం

(iii) దూరదర్శన్ ద్వారా కలిగే నష్టమేమిటి ?

(A) కళ్ళు మెదడు అలసిపోతాయి. (B) సమయం సార్థకమవుతుంది.

(C) ఊహా శక్తి, సృజనా శక్తి నశిస్తాయి. (D) (A) మరియు (C)

(iv) పుస్తక పఠనం తగ్గడానికి కారణాలు ?

(A) విద్యా ప్రణాళిక లోపం (B) ఆంగ్ల భాష మాధ్యమ ప్రభావం

(C) టి.వి, సెల్ ఫోన్ల ప్రభావం (D) పైవన్నీ

(v) 'చుక్కలు కనిపిస్తున్నాయి' అంటే ?

(A) దూర దృష్టి బాగుంది (B) ఆలోచనా సరళి బాగుంది

(C) చాలా కష్టతరమవుతున్నది (D) చాలా సులభతరం అవుతున్నది

(vi) మొబైల్ ఫోన్ షార్ట్ వీడియోల వల్ల

(A) విద్యార్థి సమయం ఆదా అవుతున్నది.

(B) పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెరుగుతున్నది.

(C) పుస్తక పఠనం పట్ల ఆసక్తి క్షీణిస్తున్నది.

(D) (A) మరియు (B)

**(OR)**

(B) అభ్యుదయ కవిత్వ ప్రస్థానంలో కొత్త పుంతలు తొక్కిన కవుల్లో ముఖ్యులు నయాగరా కవులు, చేతనావర్త కవులు, అనుభూతి కవులు.

బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఈ ముగ్గురు నయాగరా కవులుగా ప్రసిద్ధులు. వీరిలో ఒక్కొక్కరు మూడేసి ఖండకావ్యాలు చొప్పున రాసి సంకలనం చేసి 1944లో ప్రచురించిన కవితా సంపుటి నయాగరా. ఈ కవితా సంపుటిలో సీతారామరాజు, ఠాకూర్ చంద్ర సింగ్ మొదలైన విప్లవకారుల గురించిన వర్ణన ఉంది. గెరిల్లాల ప్రస్తావన ఉంది. సమాజమొక చెరసాల వంటిదనియు , దానిని సామ్రాట్టులు, అమాత్యులు, పూజారులు, మఠాధిపతులు కలిసి నిర్మించిరనియు పూర్వ సమాజ వ్యవస్థను తీవ్రంగా ఖండించడం ఉంది. నయాగరా కవులకి ప్యారిస్ వీధులు, చైనా లోయలు, బర్మా అడవులు, మాస్కోగెట్లు, సోల్జర్లు, డ్రైవర్లు, కొడవలి పదును, సమ్మెట పెట్టు కూడా కవితా వస్తువులయ్యాయి. శ్రామిక వర్గ స్థితి రైలు కింద పట్టాల్లాగా, చెప్పు కింద చీమల్లాగా ఉందని వీరు తెలిపారు.

సుప్రసన్న, పేర్వారం జగన్నాథం, సంపత్ కుమార, నరసింహారెడ్డి చేతనావర్త కవులుగా ప్రసిద్ధులు. ఇజాల్ని, విదేశీ వ్యామోహాల్ని, ఆవేశాన్ని వీళ్లు అంగీకరించరు. ప్రగతివాద కవి మార్క్సిస్టు అయివుండాలనటాన్ని వీరు ఖండించారు. సామాజికంగా జరిగే అన్యాయాలకు, అవినీతికి వీళ్ళు ప్రతిస్పందించారు. చేతనావర్త కవులకు సంప్రదాయ స్పృహ గాఢంగా ఉంది. ఆధునిక భావచైతన్యం లౌకిక జగత్తు నుండి ఆధ్యాత్మిక జగత్తు వరకు విస్తరించి ఉంటే దానికి వచన కవితలో రూపు కల్పించడం ఎలాగో వీరు నిరూపించారు. వ్యావహారిక భాష నుండి, ప్రాంతీయ నుడికారం నుండి గౌరవమైన సాహిత్య భాష వరకు అన్ని అంతస్తులలోనూ కాన వచ్చే భాష వీరి వచన కవితకు జీవనాడి అయింది.

అనుభూతి కవుల్లో ముఖ్యులు ఇంద్రకంటి శ్రీకాంత శర్మ, ఇస్మాయిల్ , మాదిరాజు రంగారావు. అనుభూతి కవితగా గుర్తుపట్టడానికి ప్రధానమైన లక్షణం – కవిత చదివిన తర్వాత మిగిలేది ఒక సందేశం, ఒక భావన, ఒక దృక్పథం కాకుండా కేవలం అనిర్దిష్టమైన అనుభూతి కావాలి. అది పోలికల ద్వారా ఊహల అల్లికల ద్వారా ఇంద్రియ సంవేదనను రేకెత్తించే వర్ణన ద్వారా కావచ్చు – కానీ అందులోని నవ్యత హృదయానికి హత్తుకునే అనిర్వచనీయమైన, అనిర్దిష్టమైన అనుభూతిగా మిగలాలి.

**ప్రశ్నలు :**

(i) నయాగరకవులెవరు ?

(A) బెల్లంకొండ రామదాసు, సంపత్ కుమార, ఇస్మాయిల్

(B) బెల్లంకొండ రామదాసు, నరసింహారెడ్డి, పేర్వారం జగన్నాథం

(C) బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం

(D) బెల్లంకొండ రామదాసు, ఇంద్రకంటి శ్రీకాంత్ శర్మ, మాదిరాజు రంగారావు

(ii) పూర్వ సమాజాన్ని నయాగరా కవులు ఏమని నిరసించారు ?

(A) గెరిల్లాల సామ్రాజ్యమని (B) చెరసాల వంటిదని

(C) రైలు కింద పట్టాల వంటిదని (D) చైనా లోయ వంటిదని

(iii) చేతనావర్త కవుల సిద్ధాంతం ?

(A) ప్రగతివాద కవి మార్క్సిస్ట్ అయి ఉండాలి

(B) ఇజాలు, విదేశీ వ్యామోహాలు ఉండకూడదు

(C) సంప్రదాయ స్పృహ పనికిరాదు

(D) ఆవేశం లేని కవిత్వం ఆమోదయోగ్యం కాదు

(iv) భాష విషయంలో చేతనావర్తన కవుల అభిప్రాయం ఏమి ?

(A) వ్యావహారికం (B) సాహిత్య భాష

(C) ప్రాంతీయ నుడికారం (D) పైవన్నీ

(v) అనుభూతి కవిత్వం ప్రధాన లక్షణం ?

(A) కవిత చదివిన తర్వాత మిగలవలసింది ఒక సందేశం

(B) కవిత చదివిన తర్వాత మిగలవలసింది ఒక దృక్పథం

(C) కవిత చదివిన తర్వాత మిగలవలసింది ఒక జ్ఞాపకం

(D) కవిత చదివిన తర్వాత మిగలవలసింది ఒక అనుభూతి

(vi) 'అనుభూతి' అనేది ఎలా కలగాలి ?

(A) పోలిక ద్వారా కలగవచ్చు (B) ఊహల ద్వారా కలగవచ్చు

(C) వర్ణన ద్వారా కలగవచ్చు (D) పైవన్నీ

## భాగం – B

3. ఛందస్సు – క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు జవాబుల్లో సరైనది ఎన్నుకొని రాయండి. **6 × 1 = 6**

(i) ఏ పద్య ఛందస్సు ని తెలుసుకోవాలంటే రెండు పాదాలు ఇవ్వవలసి ఉంటుంది.

(A) చంపకమాల (B) శార్దూలము (C) ఆటవెలది (D) తేటగీతి

(ii) క్రింది వానిలో జగణము అధికంగా వచ్చే పద్య ఛందస్సు ఏది ?

(A) మత్తేభము (B) చంపకమాల (C) శార్దూలము (D) ఉత్పలమాల

(iii) క్రింది పాదములలో ఏది శార్దూల పద్య పాదము

(A) దిగ్గియనంచ దూడుగొని తీర వనేక్షువు వంక మీదుగా

(B) విద్వద్వందితుడా తడిట్లు సుఖ సంవిత్తత్త్వ బోధైకచుం

(C) మునుమున్ పుట్టెడు కొంకు లౌల్యమునిడన్ మోదంబు విస్తీర్ణతన్

(D) అతడా వాత పరంపరా పరిమళ వ్యాపార లీలన్ జనా

(iv) 11వ అక్షరం యతి స్థానముగా గల పద్యము

(A) ఉత్పలమాల (B) శార్దూలము (C) మత్తేభము (D) చంపకమాల

(v) తేటగీతి పద్యంలో వరుసగా ఏ గణములు వస్తాయి ?

(A) ఒక సూర్య గణము రెండు ఇంద్ర గణాలు రెండు సూర్య గణాలు

(B) రెండు సూర్య గణాలు రెండు ఇంద్ర గణాలు ఒక సూర్య గణం

(C) మూడు సూర్య గణాలు రెండు ఇంద్రగణాలు

(D) ఐదు సూర్య గణాలు

(vi) క్రింది వానిలో ఏది మత్తేభ పద్య పాదము

(A) జీవనమెల్ల సత్కృవి నిషేవిత మా శయమెల్ల నచ్చతా

(B) ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక రాకా నిశా

(C) అలి నీలాలక నీవు నీ పతి రహస్య క్రీడ వర్తించు వే

(D) అడిగిన నేమి దోసమె సమస్త ధరాతల నాథ కోరికల్

(vii) ఉత్పలమాల పద్యంలోని గణములు ఏవి ?

(A) భజనజజభర (B) భరనభభరవ

(C) మసజసతతగ (D) సభరనమయవ

4. అలంకారాలు – క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు జవాబుల్లో సరైనది ఎన్నుకొని రాయండి. **6 × 1 = 6**

(i) అక్కడొక్కటి లేచె సౌధము ఆకసము పొడుగై – ఇందలి అలంకారము ?

(A) రూపకాలంకారము (B) అర్థాంతరన్యాసాలంకారము

(C) ఉపమాలంకారము (D) అతిశయోక్తి అలంకారం

(ii) త్రినేత్రుడి కోపాగ్ని కి సమస్తము భస్మీపటలమగుచున్నది. – ఇందలి అలంకారము ?

(A) ఉత్ప్రేక్షాలంకారము (B) శ్లేషాలంకారము (C) ఉపమాలంకారము (D) రూపకాలంకారము

(iii) అర్థాంతరన్యాసాలంకార లక్షణము ?

(A) సామాన్యమును విశేషము చేత సమర్థించుట

(B) విశేషమును సామాన్యము చేత సమర్థించుట

(C) ఉపమానమును ఉపమా వాచకం చేత సమర్థించుట

(D) (A) మరియు (B)

(iv) మేముమాధవుని సేవింతుము – ఇందలి అలంకారము ?

(A) అతిశయోక్తి అలంకారము (B) శ్లేషాలంకారము

(C) రూపకాలంకారము (D) ఉత్ప్రేక్షాలంకారము

(v) ఊహ ప్రధానంగా గల అలంకారము ?

(A) ఉపమాలంకారము (B) రూపకాలంకారము (C) ఉత్ప్రేక్షాలంకారము (D) అతిశయోక్తి అలంకారం

(vi) రూపకాలంకార లక్షణము ?

(A) ఉపమేయ ఉపమానములకు పోలికను తెలియజేయడం

(B) ఉపమానమును ఉపమేయంగా ఊహించి చెప్పడం

(C) ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్పడం

(D) ఉపమానము కంటె ఉపమేయమును ఎక్కువ వక్రీకరించి చెప్పడం

(vii) క్రింది వాక్యములలో ఏది ఉపమాలంకార లక్షణం కలది ?

(A) ఆ ఇందు వదన సౌందర్యం సృష్టికర్త కు సైతం ఆశ్చర్యం గొలుపుచున్నది

(B) ఆమె ముఖము చంద్రబింబమా అన్నట్లున్నది

(C) ఆమె ముఖ పద్మమును చూసిధరాధీశుడు తన్మయుడాయెను

(D) ఆమె ముఖము చంద్రబింబము వలె మనోహరముగా ప్రకాశించుచున్నది

## భాగం – C

5. క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. **1 × 5 = 5**

Books are essential because they are a profound source of knowledge, entertainment, and personal growth, broadening our horizons and teaching us about different cultures and perspectives. They enhance vocabulary and critical thinking skills, serve as a source of comfort and inspiration, and provide invaluable lessons that help us navigate life's challenges and achieve our goals. Through the stories and information within them, books connect us to history, expand our minds, and can even change our outlook on the world.

6. ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక విషయాన్ని** గురించి **రెండు వందల** పదాల్లో వ్యాసం రాయండి. **1 × 6 = 6**

(i) క్షీణిస్తున్న మానవ విలువలు – కాపాడుకునే మార్గాలు

(ii) పెహల్గాం పై దాడి – అనంతర పరిణామాలు

(iii) వృక్షో రక్షతి రక్షితః

(iv) విమాన ప్రమాదాలు

## భాగం – D

7. క్రింది ప్రశ్నల్లో **రెండింటికి** సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) పూర్వపు తెలుగువారి ఆటలను గురించి వివరించండి.

(ii) వేమన పద్యాల్లోని హాస్యాన్ని పేర్కొనండి.

(iii) తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి.

8. క్రింది వానిలో **ఒక దానికి అర్థ సందర్భాన్ని** రాయండి. **1 × 4 = 4**

(i) అనేక వేల మంది విద్యార్థులు ఈ ఉద్యమంలో ప్రవేశించారు.

(ii) ఉగ్ర కోపి నేను నోపుదు శపియింప.

9. క్రింది వానిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి. **1 × 6 = 6**

(i) జనకుని భంగి రామ నృప చంద్రుని, నన్నును దల్లి మాఱుగాఁ

గని, కొలువంగ నేర్చు గుణగణ్యుని, లక్ష్మణు నీతిపారగున్

వినఁ గనరాని పల్కుల వివేకము చేతను బల్కి నట్టి యా

వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటీ చెప్పుమా !

**(OR)**

(ii) గొనకొని వీడు నీకును శకుంతలకుం బ్రియనందనుండు సే

కొని భరియింపు మీతని శకుంతల సత్యము పల్కె సాధ్వి స

ద్వినుత మహా పతివ్రత వివేకముతో నని దివ్యవాణి దా

వినిచే ధరాధినాథునకు విస్మయమందంగ తత్సభా సదుల్

10. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు విపులంగా సమాధానం రాయండి. **1 × 5 = 5**

(i) సమాజంలో వచ్చిన మార్పుల పట్ల అద్దేపల్లికి కలిగిన ఆవేదనను తెలపండి.

(ii) కలేకూరి గారు పేర్కొన్న స్త్రీల దుస్థితిని వివరించండి.

11. క్రింది వానిలో **ఒక దానికి** అర్థ సందర్భాన్ని రాయండి. $1 \times 4 = 4$

(i) లేళ్ళను చంపే పులుల సీమలో

కోకిల మేధం సాగుతున్నది

(ii) వసుధాస్థలి వర్థిలు బ్రహ్మకల్పముల్

12. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** సమగ్రంగా సమాధానం రాయండి. $1 \times 6 = 6$

(i) "ఆశ ఖరీదు అణా" లో తాత పాత్రని వివరించండి.

(ii) 'గవేషణ' నాటిక సారాంశాన్ని తెల్పండి.

13. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 వాక్యాలలో సమాధానం రాయండి. $1 \times 6 = 6$

(i) నాటకాన్ని నిర్వచించి, తెలిసిన ఒక నాటకాన్ని పరిచయం చేయండి.

(ii) శతక లక్షణాల్ని పేర్కొని, ఏదైనా ఒక నీతి శతకాన్ని గురించి వివరించండి.

14. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. $1 \times 4 = 4$

(i) ధూర్జటి

(ii) రాయప్రోలు సుబ్బారావు

(iii) శ్రీశ్రీ